**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 05 మార్చి, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి వర్యులు,
ఆంధ్రప్రదేశ్.

**ప్రచురణార్థం:** మాజీ పార్లమెంటు సభ్యులు పి.మధుగారు, ముఖ్యమంత్రిగారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం :** కర్నూలు జిల్లాలో కావేరి కంపెనీ జాదు రకం విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ....

**ఆర్యా,**

కర్నూలు జిల్లాలో కల్తీ పత్తి విత్తనాల వల్ల 18 మండలాల్లో 7258 ఎకరాల్లో 1889 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అంతేగాక అధికారుల దృష్టికి రాని అనేక మంది రైతులు నష్టపోయిన వారు ఉన్నారు. కావేరి కంపెనీ జాదు రకం విత్తనాల వల్ల నష్టపోయిన రైతులు మూడు వేల మందికి పైగానే ఉంటారని అంచనా. ఇందులో అత్యధిక మంది కౌలు రైతులు.

ఈ సమస్యపై గూడూరు మండలంలోని గుడిపాడు గ్రామంలో స్వయంగా నేను రంగా రెడ్డి అనే రైతు పొలాన్ని పరిశీలించాను. సదరు రైతు 7 ఎకరాలలో జాదూ పత్తి విత్తనం వేయగా మొత్తం 7 ఎకరాలకు 10 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది అని తన ఆవేదన వెలిబుచ్చారు. అంటే ఒక ఎకరాకు మాత్రమే దిగుబడి వచ్చింది. దీన్ని బట్టి కావేరి పత్తి విత్తనాలు వేసిన రైతులు నష్టపోయారని అర్థం అవుతుంది. ఈ సమస్యపై మూడు నెలల నుండి రైతులు ఆందోళన చేస్తున్నారు. ఫలితంగా సైంటిస్టులు, అధికారులు, కంపెనీ యజమానులు ఉమ్మడిగా సర్వే చేయగా 50 నుంచి 70 శాతం పంట నష్టం జరిగినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. రైతులు ఎకరానికి రు.50,000/-లకు పైగా పెట్టుబడి పెట్టారు. దిగుబడి వచ్చింది ఒకటిన్నర క్వింటాళ్లు అంటే రు.13,000/- మాత్రమే. నకిలీ విత్తనాలు జిల్లాలో యదేచ్ఛగా అమ్మకాలు జరుగుతున్నా అరికట్టడంలో అధికారులు వైఫల్యం చెందారని ఆరోపణలు ఉన్నాయి.

కావున తమరు జోక్యం చేసుకుని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎకరాకు 50 వేలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

**విప్లవాభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
మాజీ పార్లమెంటు సభ్యులు